నాటిక:

# సుశీ స్వయంవరం

## పాత్రలు

1. సుశీ ) కాలేజీ విద్యార్థినులు
2. నళిని )
3. పాపారావు : లెక్చరర్
4. సుబ్బన్న : పాపారావుగారింటి పనివాడు

## 1

(హాస్టలు)

సుశీ : నళినీ, నేను వెంటనే పెళ్ళి చేసుకోడానికి నిశ్చయించుకున్నాను.

నళిని : నేను ఒక్కనాటికీ నమ్మను. వేళాకోళాని కంటున్నావు!

సుశీ : నమ్మి నమ్మకపో— నేను మాత్రం నిజం చెబుతున్నాను.

నళిని : నిన్నటివరకూ మా కందరికి నీతులు బోధించి ఆఖరికి నువ్వు చేసేపని ఇదా?

సుశీ : ఏమిటో చెప్పలేను—నాకీ స్టూడెంటు లైఫ్ అంటే విసుగెత్తిపోయింది.

నళిని : ఇంతకీ నీకీ బుద్ధి ఎల్లా పుట్టిందంట!

సుశీ : మొన్న నా పుట్టినరోజు నాడు హఠాత్తుగా నా హృదయంలో ఏదో పెద్ద బెంగగా లేచింది. అంతవరకూ నేను గడిపిన జీవితమంతా— చూసుకుంటే— ఉత్తి నిస్సారంగా కనిపించింది.

నళిని : మరి చదువు సంగతి ఏం జేస్తావు?

సుశీ : ఇంతవరకూ చదువే నా సర్వస్వం అనుకున్నాను—ఇప్పుడల్లా కాదని తెలిసింది.

నళిని : ఇంతకూ అసలు సంగతేమిటో చెబుదూ!

సుశీ : సంగతేమిటో నాకూ తెలియదు— నా జీవితంలో ఏదో పెద్ద లోటున్నట్టుగా నేను ఫీలవుతున్నాను.

నళిని : ఇంక ఈ చదువుకునే వాళ్ళమంతా ఉత్తి తెలివితక్కువ వాళ్ళమే నన్నమాట!

సుశీ : అల్లాగని నే నన్నానా? కాని నలుగురితోపాటు కళ్ళు మూసుకుని గ్రుడ్డిగా ముందుకు పోడం నాకు చేత కాదు.

నళిని : ఇప్పుడు నీకేం లోటు వచ్చిందని? ట్యూషన్లు చెప్పి నిక్షేపంలా కావలసిన డబ్బు సంపాదించుకుంటున్నావు. బి. ఏ. ప్యాసవగానే మంచి ఉద్యోగంలో చేరుతావు.

సుశీ : చదువు—జీవిత నిర్వహణా తప్పితే స్త్రీకి కావలసింది ఇంకేమీ లేదన్నమాట!

నళిని : స్వతంత్రంగా జీవించడంకంటే ఇంక స్త్రీకి కావలసిం దేమిటి?

సుశీ : అది తప్పితే మనిషికి కావలసింది ఇంకేమీ లేదన్నమాట!

నళిని : ఏమో— ఆ కావలసిం దేమిటో నువ్వే చెప్పాలి.

సుశీ : నిజంగా చెప్పమన్నావా? మనిషికి కావలసింది మనిషే అని నా అభిప్రాయం.

నళిని : ఛేవ్! మహా చక్కగా చెప్పావ్! నీ కిప్పుడు ఒక మనిషి కావాలంటావు—అంతే కాదూ? ఇదిగో నే నున్నాను.

సుశీ : నా ఉద్దేశ్యం నీకు బోధపడ లేదు. జ్ఞానం తెలిసినప్పటినుంచీ నేటివరకూ గల నా జీవితాన్ని సింహావలోకనం చేసి చూసుకుంటే తెలిసిన సారాంశం— నా జీవిత మంతి శుష్కమైన జీవితం ఇంకొకటి లేదని.

నళిని : కాని, నిన్ను చూస్తే నాకు కాదు కదా, ఇంకెవరికీ కూడ అటువంటి భావం కలగడం లేదు.

సుశీ : పావురాలలాగ గుసగుస లాడుతూ సీతాకోక చిలుకలవలె సింగారించుకుని— చిలుక పలుకులు పలుకుతూ మాట్లాడమే జీవిత మయితే ఆ జీవితానికి ఒక్క నమస్కారం! ఈ పసైన మెరుగుల జీవితమంటే నాకు మహా అసహ్యం వేసిపోయింది.

నళిని : నీ వాలకం నాకేం అర్థం కావడం లేదు. ఇంతవరకూ ప్రాణప్రదంగా చూసుకున్న ఆదర్శాలకు తిలాంజలి ఇచ్చి, వాటికి విరుద్ధంగా ప్రవర్తించడానికే నువ్వు నిశ్చయించుకున్నా వన్నమాట!

సుశీ : నిజానికి ఈ ఆదర్శాలంటే ఏమిటో నాకు తెలియదు. నేను జీవించదలుచుకున్నాను. మానవ జీవితమంటే ఏమిటో నా కిప్పుడు తెలిసింది. ఇంతవరకూ నేను చూసిన జీవితం ఒకే పక్షానికి చెందినది. జీవితానికి రెండు పక్షాలున్నాయనే సంగతి నే నిప్పుడు గ్రహించాను.

నళిని : నువ్వు చెప్పేదేం నాకర్థం కావటం లేదు— ఇంకా విడమరిచి చెప్పాలి.

సుశీ : ఏ ట్యూషనో చెప్పుకుంటూ తన అవసరాలకు సరిపడ డబ్బు సంపాదించుకోడం —రోజంతా చదువుతో గడపడం— ఏవో తెలిసీ తెలియని ఆదర్శాలతో తన్ను తాను మోసపుచ్చుకోడం—ఇదే జీవితమంటే నే నొప్పుకోను. మనిషికి కావలసింది ఈ శుష్క జీవితం కాదు.

నళిని : మనిషికి కావలసింది మనిషే అంటున్నావుగా— ఇదిగో, నేను ఉండగా నీకు వచ్చిన లోటేమిటి?

సుశీ : నువ్వన్నట్టు మనిషికి కావలసింది మనిషే— అయితే స్త్రీకి పురుషుడూ! పురుషునికి స్త్రీ అవసరం.

నళిని : ఘోరం! ఘోరం! ఎంత డెలికేట్ గా చెప్పేస్తున్నావు?

సుశీ : అవును— మీ అందరిలాగా నేను భావుకురాలిని కాదు— ఇంతవరకూ మనం మాట్లాడుకునే విజ్ఞానం, సంస్కారం, ప్రేమ, ఆదర్శం మొదలైన అనేక శబ్దాలకు నిజంగా, అప్పుడూ ఇప్పుడూ కూడా, నాకు అర్థం తెలియదని ఒప్పుకుంటున్నాను.

నళిని : ప్రేమ అన్న మాటకే అర్థం తెలియని దానవు ఇంక పెళ్ళి ఎలా చేసుకుంటావు?

సుశీ : జీవితం స్త్రీ పురుషు లిద్దరితో కలిసి రూపొందించబడి నదన్న సత్యాన్ని నేను గ్రహించాను. నా జీవితంలో లోపించిన భాగాన్ని ఎల్లా పూరించుకోవాలో అన్నదే ఇప్పుడు నా సమస్య.

నళిని : అందుకే ఈ పెళ్ళి అన్నమాట!

సుశీ : అవును. మనుష్యులతో నాలో సహజంగా మేల్కొన్న స్త్రీ ప్రవృత్తిని నే నింకా ఇగ్నోర్ చెయ్యలేను.

## జాబులలో...

ఒక యువకుడు, యువతీ ఉత్తరాలు వ్రాయడం గురించి చర్చించుకుంటున్నారు.

'ఆ! మీ ఆడవాళ్లు ఏ ఉత్తరం రాసినా మరీ తాజాకలం చేర్చకుండా వుండరు.'

'ఆ! లేకుండా వ్రాయగలం. నేనొకటి మీకు వ్రాస్తాను. అప్పుడు చూస్తారుగా!'

కొన్ని రోజుల తర్వాత ఆమె వద్దనుండి అతని కొక ఉత్తరం వచ్చింది. ఉత్తరం చివరను "దయచేసి చూడండి:—నేనేమి చెప్పానో మీకేటి?" అని తాజాకలం వుంది.

నళిని: ఆ స్త్రీ సహజ ప్రవృత్తులు నీలో కూడా అందరిలోనూ లోపించాయనేగా నీ ఉద్దేశ్యం?

సుశీ: ఆ విషయం నాకు తెలియదు. కాని కాలేజీ చదువు పూర్తి చేసుకుని ఏ ఉద్యోగంలోనో చేరి స్వేచ్ఛగా జీవిస్తున్నానని గర్వపడే ప్రవృత్తి స్త్రీ స్వభావానికి అత్యంత విరుద్ధమైనదని మాత్రం నేను తెలుసుకున్నాను.

నళిని: అయితే ఆర్థికంగానూ, సాంఘికంగానూ, కొన్ని సందర్భాల్లో నైతికంగానూ కూడ తన వ్యక్తిత్వాన్ని చంపుకుని ఒక పురుష మాత్రునికి ఆత్మసమర్పణం చెయ్యడమే స్త్రీకి సహజమైన ప్రవృత్తి అన్నమాట.

సుశీ: ఈ విషయాన్ని నేను ఆ దృక్కోణంతో చూడడంలేదు. పురుషుడు ఏ విషయంలోనూ ఏ విధంగానూ స్త్రీతో పోటీ చేయడం లేదన్న విషయం తెలుసుకున్ననాడు నువ్వు ఈ విధంగా ఎన్నడూ మాట్లాడవు.

నళిని: ఇంతకూ మగవాళ్ళ విషయంలో నీ అభిప్రాయాలు నాకు సరిగా బోధపడటం లేదు.

సుశీ: ఇదిగో చెపుతున్నా విను—పురుషుడు ఏ విధంగానూ స్త్రీతో సరిపోల్చడానికి అగడు—అయితే స్త్రీ సాహచర్యానికి కావలసిన యోగ్యతలు మాత్రం పురుషునిలో ఉండాలి. అట్టి యోగ్యతలు లేనినాడు స్త్రీకి అతడు ఎంతమాత్రం తగడు.

నళిని: ఏమిటా యోగ్యతలు? పురుషునికి అందం ఉండాలా అక్కర్లేదా?

సుశీ: అందంగా ఉండడమనేది పురుషునికి ఒక యోగ్యత కానేకాదు.

నళిని: పోనీ చదువు సంధ్యలూ, తెలివితేటలైనా ఉండాలంటావా లేదా?

సుశీ: నా అభిప్రాయంలో, చదువూ తెలివితేటలూ కూడ పురుషునికి అంత ముఖ్యం కావు.

నళిని: ధనం, బలం, పౌరుషం, సాహసం మొదలైన పురుష లక్షణాలు కూడా అవసరం లేదంటావా?

సుశీ: నే నలా అనను కాని—ఊరికే ఇవన్నీ ఉన్నంతమాత్రం చేత ఏం ప్రయోజనం లేదంటాను. పురుషునికి ముఖ్యంగా ఉండవలసిన సుగుణం స్త్రీని ఆదరించి గౌరవించడం. ఈ ఒక్క సుగుణం లేనివాడు పురుషుని కెన్ని యోగ్యతలున్నా బూడిదలో పోసిన పన్నీరే.

నళిని: అంటే—నిన్ను ఆదరించి గౌరవించే పురుషుడు ఎంత మూర్ఖుడైనా, చవట అయినా నీకు ఫరవాలేదన్న మాట.

సుశీ: అక్కడే నువ్వు పొరబడుతున్నావు. స్త్రీని ఆదరించి గౌరవించడం తెలిసిన పురుషునికి మూర్ఖత్వం ఏమాత్రం సోకదని నేను ఘంటాపథంగా చెప్పగలను. పురుషుడు ఈ ఒక్క సుగుణాన్ని అలవరుచుకోగలిగిన నాడు మిగిలిన సుగుణాలన్నీ వాటంతట అవే అబ్బుతాయి. అట్టి పురుషుడే స్త్రీకి కోరదగినవాడు.

నళిని: చాలా అద్భుతమైన అయిడియానే. ఇంతకీ నీ కాబోయే వరుణ్ణిగురించి ఏం చెప్పావు కావు?

సుశీ: చెప్పి ఏం ప్రయోజనం? ముందు అవతల వ్యక్తిని ఒప్పించాలి కదా?

నళిని: అదెంతపని? నువ్వు తలుచుకుంటే—

సుశీ: ఆ ధైర్యం నాకూ ఉందిలే, కాని ఈ వ్యక్తి కొంచెం పాతకాలపువాడు—స్త్రీని గూర్చి తెలుసుకుందామనే ఔత్సుక్యమే అతనిలో లోపించింది. స్త్రీ విషయంలో ఉండవలసిన ఉద్వేగం, ఆవేగం మచ్చుకైనా ఇక్కడ కనిపించవు.

సుశీ: నీవంటి తెలివైనది అతన్ని వశపరచుకోడం ఎంతసేపులే.

సుశీ: నాకు తెలుసు—వివాహం, దాంపత్య జీవనం, గృహస్థాశ్రమం ఈ మొదలైన విషయాలలో ఓనమాలేనా తెలియని నేటి పురుషులకంటే అతను ఎన్నో రెట్లు శ్రేష్ఠుడు.

నళిని: నీ మాటలు చూస్తే వరుడు చాలా పెద్దవాడులా కనిపిస్తున్నాడే!

సుశీ: అబ్బే—ఏమంత పెద్ద? ఆ మాటకొస్తే నాకు ఇరవై నాలుగో యేడు—మహా వుంటే, నాకంటే ఏ ఇరవై యేళ్ళో ఎక్కువ వుంటాయి.

నళిని: ఓస్! అంతేకదా? ఈడూ జోడూ మహా చక్కగా కుదిరిందిలే! పేరూ ఊరూ చెప్పెయ్యరాదూ?

సుశీ: నళినీ వేళాకోళం కాదు. నేను గట్టిగా స్థిరపరచుకున్నాను. ఏమైనా సరే ఈ పెళ్ళి జరిగి తీరవలసిందే.

నళిని: సరి, నువ్వంతగా తలచుకున్నప్పుడు ఇంకా సందేహమూ? తప్పక జరిగి తీరుతుంది.

సుశీ: నీ దగ్గర దాపరిక మెందుకు? వరుని పేరు ప్రొఫెసర్ సాంబారావు, ఎమ్. ఏ; పి. హెచ్. డి; డిలిట్.

నళిని: ఏమిటీ! మన ఇంగ్లీషు లెక్చరరా? చెప్పావే కాదు! ఇంతా చేసి రెండో పెళ్ళి వాణ్ణా వరించావు?

సుశీ: రెండో పెళ్ళేమిటిలే—పెళ్ళయి ఏడాది తిరక్కుండా ఆవిడ పోయిందట—పూర్తిగా బ్రహ్మచారుల్లో లెక్క!

నళిని: బ్రహ్మచారుల్లో నే కాదు—సన్యాసుల్లో కూడ లెక్కే. మో—నా 'జా మొహాన్ని దేగా? అంత వైరాగ్య భావంతో ఉన్న మేష్టారితో ఏం సుఖపడతావే బాబూ?

సుశీ: వైరాగ్యభావంతో ఉండేవాడే స్త్రీని గౌరవించ కలుగుతాడు.

నళిని: ఏం గౌరవించడమో—ఏ నిమిషంలోనైనా ఉద్యోగం మానేసి హిమాలయాలకు వెళ్ళిపోయేందుకు తయారుగా ఉన్న వ్యక్తిలా కనిపిస్తారు మేష్టారు నాకు. కొంచెం వెనుక ముందు లాలోచించుకుని మరీ దిగు.

సుశీ: నీకు అన్నీ లేనిపోని భయాలే నే—

నళిని: అవును మరి—ఆడపిల్లలంటే నే మేష్టారికి తగని భయమాయె! అసలు మనతో ఎలా మాట్లాడాలో ఎలా ప్రవర్తించాలో బొత్తిగా తెలియదే ఖర్మ!

సుశీ: అటువంటి ఆయన కనుకనే నేను ఆయన్ని వరించాను.

నళిని: అందులోనూ నువ్వంటే నే మేష్టారికి ఎక్కువ భయం చూశాను. క్లాసులో నువ్వడిగే కొంటె ప్రశ్నలకు జవాబులు చెప్పలేక మేష్టారు తికమకలుపడ్డ ఘట్టాలు ఎన్ని లేవు? అవన్నీ ఆయనకు జ్ఞాపకం ఉండవంటావా?

సుశీ, ఎందుకుండవు? ఆ భయంతో పాటు మేష్టారి హృదయంలో—ఆయనకు తెలియకుండానే నేనంటే ఒక పెద్ద ఎట్రాక్షన్ కూడా ఉన్న సంగతి ఎవరికి తెలియనిది?

నళిని! ఏమోనా—ఆ సంగతి మా అందరి కంటే నీకే బాగా తెలియాలి.

సుశీ: నాకు తెలుసును కనుకనే ఇంత నిశ్చింతగా ఉన్నాను—తెలిసిందా?

నళిని: సరి—ఇంకేం? అన్ని సంగతులూ బాగా ఆలోచించుకునే దిగావన్నమాట!

సుశీ: మరి?—మంచో చెడ్డో నేనొక నిశ్చయానికి వచ్చేశాను. దీని కింక తిరుగు లేదు. అయితే పక్షిని చేజిక్కించుకోడమెల్లాగా అన్నదే సమస్య! ఈ విషయంలో నే నాకు నీ సహాయం కావాలి.

నళిని: ఓస్—దానికేం? కొంచెం ఆలోచిస్తే ఈ సమస్య సాల్వ్ చెయ్యడం ఏమంత కష్టం కాదులే—భోంచేసి తీరిగ్గా క్లాసులో కూచుని ఆలోచిద్దాం పద—

## 2

(కాలేజీ)

సుశీ: ఇదిగో మేష్టారూ, రేపు నేను మీ ఇంటికి వస్తున్నాను.

పాపారావు: మా ఇంటికి వస్తున్నావా? సువా? ఎందుకు?

సుశీ: అల్లా కంగారు పడతారెందుకండీ? నేను మీ ఇంటికి రాకూడదా?

పాపా: అబ్బే—అదికాదు నేననేది—రావడానికి ఏం అభ్యంతరం లేదనుకో—అయితే మీబోటి వాళ్ళకు స్వాగతమిచ్చే సందర్భంలో నాకుండే ఇబ్బందులు మీకేం తెలుస్తాయి?

నళిని: దానికేం లెండి—మాకు తెలియని ఇబ్బందులేం కావు—సుశీ అవన్నీ తెలిసే వస్తోంది.

పాపా: అబ్బెబ్బే—మంచిపని కాదు——కాలేజీ స్టూడెంట్సు నెవ్వరినీ ఇంటికి రానివ్వడం నాకు మామూలు లేదు. దానివల్ల చాలా చిక్కులు ఉన్నాయి.

నళిని: సుశీకి మీతో కొంచెం పనుందండీ.

పాపా: నాతోటా? సుశీకి నాతో ఏం పని?

నళిని: అన్నీ తెలుస్తాయిలెండి—సుశీ విషయంలో మీ రూళ్ళు ఏం వర్తించవు. అది కాలేజీ మానేస్తోంది.

పాపా: ఆఁ—ఆఁ—ఆంగ్ల తెలివైనపిల్ల—[illegible] సుశీ. చదువు మానేస్తోందా? నిన్న కూడా కాలేజీకి అటెండయిందే—ఇంతలో ఏమంటి....

సుశీ: మేష్టారూ, నేను పెళ్ళి చేసుకుంటు న్నాను—మీకు తెలుసునో తెలియదనో.

పాపా: ఆఁ! అన్నీ వింతలు వింటున్నానే ఈ వేళ! సుశీ—పెళ్ళికూతురా?

సుశీ: ఏమిటి? మేష్టారు అంత ఆశ్చర్యపడిపోతున్నారు!

పాపా: అబ్బే—నీవంటి చదువుకున్నదీ తెలివైనదీ అందరిలాగా పెళ్ళి చేసుకుంటుందంటే నమ్మడానికి వీలుగా లేదు. పైగా నువ్వు పెళ్ళి చేసుకోవనే సంగతి కాలేజీలో అంతా అంటూంటే విన్నాను కూడా.

సుశీ: ఆ వదంతి—అంతా అబద్ధం. అట్లాంటి మాటలేం నమ్మకండి మీరు.

నళిని: చూశారా, పాపం సుశీ విషయంలో ఎట్లాంటి పుకార్లు పుట్టించారో! పెళ్ళి చేసేందుకు తల్లిదండ్రులుగాని నా అనే వాళ్లుగాని లేక ఇది తంటాలు పడుతూంటే పైగా ఈ పుకార్లు మూడలేసి.

సుశీ: పోనీలే నే—నాకు పెళ్ళి ఒకళ్ళు చెయ్యాలేమిటి? నేను స్వయంవరం చేసుకుంటున్నానండీ మేష్టారు.

పాపా: స్వయంవరమా? ఈ రోజుల్లో కూడ స్వయంవరాలున్నాయన్నమాట!

నళిని: మీ కన్నీ ఆశ్చర్యాలేనండీ! పెళ్ళి చేసే వాళ్ళెవ్వరూ లేకపోతే అదేం చేస్తుంది చెప్పండి పాపం!

పాపా: నిజమే లే—సుశీ తనకు తగిన వరుణ్ణి ఎన్నుకోడానికి ఇదే ఉత్తమమైన పద్ధతి. అయితే స్వయంవరం సంగతి ఎవరికీ తెలిసినట్టు లేదే—ఎడ్వర్టైజ్, ఏ పేపర్లలోనైనా ఎనౌన్సు చేశారా?

నళిని: బాగావుంది మీరనేది! సుశీకి తండ్రంటూ ఉంటే కాదూ పాపం—ఒకవేళ ఉన్నా, చక్రవర్తా, మహారాజా స్వయంవరం చాటించడానికి?

సుశీ: పేపర్లలో వేసి అడ్డమైనవాళ్ళకీ ఇంటర్వ్యూలు ఇవ్వడం నా కెంతమాత్రం ఇష్టం లేదు సుమండీ! ఈ కాలపు కుర్రకారంటే నాకు మహా మంట!

పాపా: ఈ కాలపువాళ్ళు కాకపోతే—పాతకాలపు వాళ్ళు వేరే ఉన్నారేమిటి?

నళిని: అదేం కాదులెండి—అనవసరమైన వాళ్ళందరికీ తన స్వయంవరం సంగతి తెలియజేయడం మా సుశీకి ఇష్టం లేదు. ఎటొచ్చీ సిగ్గు విడిచి నాతో మాత్రం చెప్పుకుంది పాపం.

సుశీ: అనవసరమైనప్పుడు సిగ్గెందుకే నాకు? ఇదేమన్నా తప్పుపని కనకనా? ఇప్పుడు మేష్టారితో చెప్పడం లేదూ?

పాపా: నిజానికి ఈ సంగతి నాకు తెలియజెయ్యవలసిన అవసరం ఏమీ లేదు. ఇది మీ ఇద్దరి మధ్యా ఉండిపోవలసిన విషయం.

నళిని: బాగా చెబుతున్నారు! పురుష మాత్రునికి తెలియకుండా ఈ విషయం మా ఇద్దరి మధ్యా ఉండిపోడంవల్ల ప్రయోజనం?

సుశీ: మేష్టారు ఉద్దేశ్యం. నేను నిన్ను పెళ్ళాడాలని కాబోలు.

పాపా: అబ్బే అది కాదు—స్వయంవర మండపంలో నువ్వు స్వయంగా వరుణ్ణి ఎన్నుకుంటావుగా.

నళిని: ఇదేనండీ మేష్టారూ మీలో ఉన్న పెద్ద లోపం! పాపం, సుశీ విషయంలో మీరింత తేలిగ్గా మాట్లాడడం నా కెంతమాత్రం బావులేదు. స్వయంవరమే చాటించనప్పుడు ఇంక స్వయంవర మండపమేమిటి నా మొహం! సుశీ స్వయంవరానికి దేశమే ఒక స్వయంవర మండపం.


ప్రియ సోదరీమణులారా!

నేను నర్సును గాదు, డాక్టరును గాదు, మీలాగే ఒక గృహిణిని. పెండ్లి అయిన ఒక సం॥ నకే నాకు భయంకరమైన "ల్యూకోడర్మా" (శ్వేత శాపం) వ్యాధి వచ్చింది. నాకు సరిగా బహిష్టు అయ్యేదికాదు అప్పట్లో ఒకే బాధ, కాని శ్వేతశాపం వలన రోజు రోజుకు బలహీనం అధికమై, రక్తం తగ్గినందున ముఖంలో కాంతిలేక, నిస్పృహ, నిద్రలో బాధ, తలనొప్పి అధికంగావుండేది. వృథాగా నా భర్త వందల కొద్ది ధనం నా కొరకు వ్యయపరిచినారు. ఈ విధంగా రెండు సం॥లు బాధపడ్డాను. అదృష్టవశాత్తు ఒక సన్యాసి భిక్షకు మా యింటికి వచ్చాడు. నా ముఖం చూచి "అమ్మా! నీవు అలా వుండటానికి కారణం ఏమని" అడిగాడు. నా కథ చెప్పగానే నా భర్తను పిలిచి, ఒక మందు యిచ్చినాడు. 15 రోజులు వాడగానే నాకు పూర్తి స్వస్థత చేకూరింది. ఈ మందును అనేక వందల సోదరీమణులకు వాడినాను. అమోఘంగా పనిచేసింది. ఈ మందును అందరికి పంపుతున్నాను. నాకు లాభం అవసరం లేదు. దేవుడు నాకు సర్వం యిచ్చివున్నాడు. ఎవరైనా ఈ జబ్బుతో బాధపడుతుంటే వెంటనే నాకు వ్రాయండి. స్వయంగా తయారుచేసిన మందును వి. పి. పి. ద్వారా రు. 3-14-0 లకు పంపుతాను. పోస్టేజి ప్రత్యేకం.

గమనిక: నాకు ఈ [illegible] మాత్రమే తెలుసు. [illegible]

BIBI CHARAN PIARI (A.P.W.) NAKODAR, (Punjab).

## బేరం

ఒక ముసలావిడ రేడియో సెట్టు కొంటూ ఆ వైరులన్నీ చూసి కొంచెం భయపడి షాపు యజమానితో యిలా అంది:

'ఈ వైరులుచూస్తే నాకు భయంగా వుంది. నాకు షాకేమీ తగలదుగదా?'

'అబ్బే, మీరు కొన్ని కార్యక్రమాలు వింటేనే గాని మీకు షాకు తగలదని కచ్చితంగా చెప్పగలనండి!' అన్నా డతను.

సుశీ : బాగా చెప్పావులే—నే నెవరో రాజకుమార్తె ననుకుంటున్నారు కాబోలు మేష్టారు!

పాపా : మరేం అనుకోవద్దు—ఊరికే తెలుసుకోడానికి అడుగుతున్నాను—స్వయంవరానికి యోగ్యులైన అభ్యర్థు లెవరేనా వచ్చే ఏర్పాట్లు జరిగాయా లేదా? నీవంటి దానికి తగిన వరుడు దొరక్కపోవడం అనేది నాకు చాలా విచారకరమైన విషయం.

నళిని : సరిపోయింది—మేష్టారంతా విడ్డూరాలు! సుశీకి స్వయంవరం జరుగుతోందని దేశదేశాల రాజకుమారులు కాచి కూర్చున్నారండీ!

పాపా : నే ననేది అది కాదు—సుశీ తన కన్ని విధాల యోగ్యుడైన వరుణ్ణి చేసుకోవాలని నా అభిమతం.

నళిని : సుశీ విషయంలో మీ కీ మాత్రమైనా ఇంట్రస్టు ఉన్నందుకు సంతోషించాలి.

పాపా : లేకేం—సుశీవంటి చురుకైన తెలివైన పిల్ల తన పెళ్ళి విషయంలో ఎంత జాగ్రత్తగా ప్రవర్తించాలి?

నళిని : అబ్బో! సుశీమీద మీకు చాలా అభిమానం ఉందే!

సుశీ : అభిమానం ఉండదా! మూడేళ్ళనుంచీ మేష్టారిదగ్గర చదువుకుంటున్నా నా లేదా? నేను తన ప్రియశిష్యురాల్ని కాదనమను చూద్దాం మేష్టారని!

పాపా : అదీ నిజమే—ఏది ఎల్లా ఉన్నా—నా దగ్గరికి వచ్చావు కనుక చెబుతున్నాను—ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ప్రవర్తించాలి నువ్వు.

సుశీ : పోనీలెండి మేష్టారూ, ఆ మాత్రమైనా అభిమానం ఉంచారు—నా ఖర్మ ఎల్లావుంటే అల్లా జరుగుతుంది—నా పెళ్ళి విషయంలో అంత పూనుకుని పనిచేసే వాళ్లెవరున్నారని ఇప్పుడు?

పాపా : అబ్బే—ఇదంత తేలికగా తీసుకోవలసిన విషయమా మరి?

నళిని : అయితే సుశీని ఇప్పుడేం చెయ్యమని మీ సలహా?

సుశీ : ఎందుకే మీ పిచ్చి కాని—మేష్టారికి నా సంగతి ఏమన్నా పట్టిందనా? ఏదో మొహం మెచ్చుమాట లంటున్నారు కాని.

నళిని : అంతేలే—అంత అభిమానం ఉన్నవారయితే ఏదేనా మంచి సంబంధం చూసి పెట్టరాదండీ మేష్టారూ?

పాపా : నేనా? ఇల్లాంటి విషయాలు నాకేం తెలుస్తాయి?

సుశీ : పాపం, మేష్టారికేం తెలుస్తుందే, మనం ఆయన్ని పట్టుకుని ప్రాకులాడటం గాని?

నళిని : ఇదిగో మేష్టారు, ఎందుకొచ్చిన మాటలు గాని—సుశీ స్వయంవరం జరిగిపోయిందండీ—సుశీ ఇంతకుముందే వరుణ్ణి ఎన్నుకుంది.

సుశీ : అయితే మేసారూ—మెళ్ళో పూలమాల వెయ్యడ మొక్కటే తరువాయి!

పాపా : నాకేం అర్థం కావడంలేదు—ఇంతకీ ఈ విషయాలన్నీ నేను తెలుసుకోవలసినవి కావు కూడాను—నా దగ్గర ఎందుకు చెప్పడం?

సుశీ : ఎందుకే ఇల్లా భయపడతారు మేష్టారు? ఏదో పెద్దవారు తెలిసినవారుకదా—ఎందుకేనా మంచిదని చెబుతున్నాం గాని—పోనీలెండి—మీ కంత కష్టంగా ఉంటే—

పాపా : అబ్బే—మరేం అనుకోకు—ఈ సందర్భంలో నీకు చేతనైన సహాయం చెయ్యడానికి నాకేం అభ్యంతరం లేదు. అయితే, ఇటువంటి విషయాల్లో నేను చెయ్యగలిగిందేమీ ఉంటుందని నే ననుకోను.

నళిని : అదేమిటండీ, అంత కోపంగా మాటాడుతారు? ఇప్పుడంతా మీ మీదే ఉంటే?

సుశీ : అందుకే కాదుటండీ నేను మీ ఇంటికే వస్తానంటా?

నళిని : సుశీ స్వయంవరం అయిపోయింది కనుక ఇంక అది భర్త ఇంటికే వెళ్ళడం ధర్మం—ఈ సందర్భంలో సుశీ మీ ఇంటికే వస్తోంది.

పాపా : నీ మాటలు నా కర్థం అవడంలేదు—ఈ సందర్భంలో సుశీ నన్ను కలుసుకోవడం ఎందుకు?

నళిని : మేష్టారూ, ఊరికే భయపడతా రెందుకండీ మీరు? సుశీ రేపు మీ ఇంటికి తప్పకుండా వస్తుంది—వెంట నేను కూడా ఉంటాను.

సుశీ : రేపు పొద్దున్నే వస్తున్నామండోయ్—మరిచిపోకండేం!

పాపా : రావడం అనవసరమనే నా ఉద్దేశ్యం—ఏమన్నా నాతో మాట్లాడవలసిన పనుంటే, ఇక్కడే మాట్లాడేస్తే తీరిపోతుందిగా—మీ సంగతి నాకేం బోధపడటంలేదు.

నళిని : మీ కేం తెలియదండీ మేష్టారు—తొందరపడితే ఎల్లాగ? క్రమంగా మీ కే అన్ని సంగతులూ బోధపడతాయి—మేం వస్తాం మరి—

సుశీ : మేష్టారూ సెలవు.

(పాపారావు ఇల్లు)

పాపా : ఏమిట్రా సుబ్బన్నా—తెగ ఊగుతున్నావ్? ఏం కొంప మునిగిపోతోందని నా నిద్రంతా చెడగొట్టేశావు?

సుబ్బన్న : మరిగంటే—తమకోసం—ఎవరో వచ్చారండి.

పాపా : ఎవర్రా వస్తా? కాలేజీ స్టూడెంట్సు ఎవరూ కాదుగదా? వాళ్ళనెవ్వరినీ ఇంటికి రానివ్వద్దని చెప్పలేదురా?

సుబ్బన్న : అయ్యబాబోయ్—ఆమాత్రం నాకు తెలీదండి? కాలేజీ స్టూడెంట్లయితే రానిత్తానాండి?

పాపా : మరెవరురా వచ్చినది?

సుబ్బన్న : మరిగంటేనండి—మన ఊరి నుంచే వచ్చారండి.

పాపా : ఊరినుంచి వచ్చారా? ఎవరు?

సుబ్బన్న : అంత కోపంగా చిత్తగిత్తే ఎల్లాగండి?

మన ఊరినుంచి ఇంకోరు వత్తారండి?

సుబ్బన్న : ఓరేయ్, వెధవ వేషాలెయ్యక ఎవరో చెప్పు త్వరగా.

సుబ్బన్న : నన్ను సంపుతే సంపండి గానండి—మా అచ్చమిలాంటి మనుసండి—అమ్మగోర్ని మాత్రం ఏం అనడానికి ఈల్లేదండి!

పాపా : నీకు మతేమన్నా పోయిందేమి రా? అమ్మగా రెవరు?

సుబ్బన్న : తమరి దంత రాతిగుండెండి. అమ్మగోరు—మరి [illegible]

నిచ్చెపంలాంటి అమ్మగోరు! తమరి కెల్లా బుద్ధి పుట్టిందో గానుండి.

పాపా : ఏమిట్రా నువ్వు వాగేది? ఎవరో చెప్పమంటే ఈ చదువంతా ఏమిటి?

సుబ్బన్న : మరోవ రొత్తారండి? మన అమ్మగోరుండి — అయ్యగోరు నాకు తెలవదనుకుంటున్నారు కావును — సిన్నమ్మాయిగోరు అన్నీ సెప్పారు నేండి!

పాపా : ఒరేయ్! ఒళ్లు తెలియకుండా మాట్లాడుతూన్నట్లుంది నీ నాటకం మాస్టే!

సుబ్బన్న : అంతేనండి! నిచ్చెపంలా ఉన్న అమ్మగోర్ని పుట్టింటికంపేసి — గవాచారం! అన్నీ తెలిసున్న పెబువులు — తెల్లారితే అంతంత పెద్ద పుస్తకాలు తెగ సదివేస్తూంటారు మళ్ళీ! నాబోటోడు సెప్పాలండి తమకి!

పాపా : సుబ్బన్నా, పొద్దుకెక్కి నన్నెందుకు ఇల్లా విసిగిస్తావు? అసలు సంగతేమిటో చెప్పు చంపక.

సుబ్బన్న : తమరికి తెలవకేనా తెలివాలి. ఓరు సెబితేనే ఇనుకోవాలండి — ఆ మాటాన, పాపం అమ్మగోర్ని పుట్టింటో ఒదిలేత్తే ఎన్నాలని కూకుంటారండి అక్కడ? ఊళ్లో ఓరికందరికీ అలుసయిపోరండి బాబయ్యా?

పాపా : ఇదిగో సుబ్బన్నా — నువ్వు హద్దులు మీరిపోతున్నావు — అసలు విషయం చెప్పకుండా ఏమిటీ నీతులు?

సుబ్బన్న : తమరి కల్లాగే కనిపిత్తాదండి! తమరికి నీతులు సెప్పేందుకు నే నెవణ్ణండి? అమ్మగోరి ముకం సూసి ఇంత సొప్పలి సొచ్చింది చానుండి. మాటా మాటా పట్టింపొతే మా త్తిరముండి? ఇంతగా పగ సాదిత్తారాండి! పాపం! పాపం, అమ్మగోరి ముకం సూత్తేనే ఏడుపొచ్చేసిందండి. ఆ సిన్నమ్మాయి గోరు అన్ని ఇసయాలూ పూసగుచ్చినట్టు సెప్పగొచ్చారుండి

పాపా : ఎవర్రా ఆ అమ్మగారు? ముంగం చూస్తేనే ఏడుపు రావడమేమిట్రా, నీ ముఖం? నాకేం అర్థం కావడంలేదు నీ మాటలు?

సుబ్బన్న : అదిగదుండి మాట నా పనిలో సేరి నాలుగేళ్లు అయిపోనాదిగెందా, మాట వరసకేనా అమ్మగోరి సంగతి సెలవిచ్చారాండి తమరు? అమ్మ అమ్మ! ఎంత గుండెనిబ్బరం అయ్యగోరికి?

పాపా. అమ్మగారు అమ్మగారు అంటావు — ఏ అమ్మగారో చెప్పమంటే చెప్ప [illegible]


వచ్చేదే

ఉగాది సంచిక

●

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

*23-3-55* తేదీ ఉగాది

సంచికగా వెలువడుతుంది

ప్రత్యేక త్రివర్ణ ముఖ చిత్రం, ఇతర వర్ణ చిత్రాలు

ప్రత్యేక కవితలు, కథలు మొదలైన ఆకర్షణలతో

మీ కాపీ రిజర్వు చేసుకోండి


సుబ్బన్న : అదేంటండి? అంత తెలవనట్టు సెలవిస్తుండారు? ఏ అమ్మగోరో నాకేం తెలుస్తుండి? సంసారాలన్నాక ఏదో మాటా మాటా రాక తప్పద్దండీ? ఆమాత్రం దానికే కట్టుకున్నోళ్ళి జెల్మ జెల్మాలా ఒదిలేసి కూకుంటారుండీ నాకు తెలవక అడుగుతాను.

పాపా : నువ్వు నిజంగా తాగినట్టున్నావు ఈ వేళ!

సుబ్బన్న : "నిచ్చెపంలాంటి మారాజులు, ఇల్లా మొండులా ఇంటో కూకుండారు — ఏంటా అసలు వెవ్వారం" అని తెలవక కొట్టుకు సత్తన్నంటే నమ్మండి. తమ రిల్లా కోపగించుకున్నా కుంటే ఇంక అమ్మగోరి గతేం గానుండి?

పాపా : పోరనీ చెప్పాదిగావ్వ — నీ గోడ కెదో నేడే గని మాకు కొంత వినిపించుకోడ మంటూ లేదేమిట్రా?

సుబ్బన్న : గోడవ నాగే ఉండాదండి. ఆ రెండో అమ్మాయిగోరు — అరి పిన్నమ్మ గోరి కూతురంటండి — తమ అత్తోర ఊరేనండి — పాపం కిలా జేసుకుని అమ్మగోర్ని బలవంతాన ఇక్కడికి తీసుకొచ్చారు కనక సరిపోనాది [illegible]

గానుండి — లేకపోతే ఇంకేముందండి? ఇలు ఎంత యెలమాల పోతూఉండేదుండి? ఇప్పుడు సూడండి — ఎంత కళకళలాడిపోతుండాదో! అమ్మగోరు లోపల కాఫీ కాస్తుండారు గానుండి తొరగా లేసి ఎళ్లండి, బాబూ, సిన్నమ్మాయిగోరు అల్లరిగో తోటలో పూలు గోస్తుండారు—

పాపా : నా కంతా అగమ్యగోచరంగా ఉంది. ఏమిటీ నాటకం?

సుబ్బన్న : నిచ్చెపంలా కమ్మగా సీయింపకని తిని కూకోలేక ఇదేం గోహచారమూ అంట అయ్యగోరికి? ఎందుకు సెబుతూండానో పెద్దోళ్ళి — పది కాలాలపాటు అమ్మగోరూ తమరూ సల్లగా ఉండాలి. అమ్మగోరి ముకం సూత్తే తమరి కోపాలూ తాపాలూ నిలుత్తాయేంటి గానుండి — తెసి ముకం కడుక్కోండి బాబయ్యా. పొద్దో యింది — ఇదిగో ఈ లేటుపై కారం గంటాకే పనులన్నీ లేపోతే అమ్మగోరు బతికినిత్తారుండి నన్ను? అగగో మాటలో నే వోటుండారు అమ్మగోరూ సిన్నమ్మాయిగోరూ — మరి నే నెళ్తాండి.

[illegible] వెళ్తాడు. పాపా తొందరగా లేచారే — ఓ పట్టున లేవాలిలా అనిపించి [illegible]

## కోతివిద్యలు

★

బిచ్చగాడు: చూడ కళ్ళూ లేవు నారాయణా!

సూరమ్మ: ఎప్పటి నుంచి నాయనా నీకీ అవస్థ?

బిచ్చ: వారం రోజులనుంచి తల్లీ!

సూర: ఎంచేతొచ్చింది నాయనా నీకీ దురవస్థ?

బి: అదివరకు మూగాణ్ణి. అది కిట్టక ఇల్లా అయ్యాను.

—శ్రీ మాచేటి వెంకట సీతాపతిరావు

లేదులెండి. మీకోసమే చూస్తున్నాం. ఇంతకీ నేం వచ్చిన సంగతి—ఇదిగో చెప్పేస్తున్నా వినండి—మా సుశీ—

సుశీ: చెప్పకు చెప్పకు—మనంతట మనం ఇల్లా చెప్పకోడమూ—సిగ్గులేకుండా....ఛా—

నళిని: ఛా లేదు—ఛీ లేదు—ఊరుకో నే—మొగాడికి ఆ ధైర్యం లేనప్పుడు ఆడదేం చేస్తుందే? చచ్చినట్టు ముందుకి రావలసిందే! ఇంతకీ మేష్టారి సంగతి నీకు గట్టిగా—

సుశీ: ఆ సంగతి నాకు తెలుసు మేష్టారికి తెలుసు—అంతమాత్రంచేత నోరు విప్పి నా అంతట నే నెందుకు చెప్పకోవాలి? అది మొగాళ్లు చెయ్యవలసిన పని.

నళిని: మంచి న్యాయం లే! ఏమండీ మేష్టారూ, ఏమంటారు?

పాపా: నా కంతా అగమ్యగోచరంగా వుంది. సుశీ నిజంగా అంటోందో వేళాకోళానికే అంటోందో నాకు తెలియడం లేదు, అటువంటప్పుడు నేను తొందరపడి ఎవరి మనస్సైనా నొప్పించడం—

నళిని: ఆడదాని మనస్సు గ్రహించలేని మొగాళ్లు—ఇంక ఎందుకు పనికొస్తారండీ మీరు?

పాపా: నళినీ నన్ను క్షమించు—సుశీ విషయంలో నేను చాలా పిరికివాణ్ణే—నేను ఏటూ నిర్ణయించుకో లేకుండా ఉన్నాను—

సుశీ: మాటొప్పులే-ఇదంతా ఉత్త నటన కాకపోతే ఇంకేమిటి? నాకు తెలియదా, మేష్టారికి తెలియదా? ముందు నాచేత చెప్పిద్దామని కాదూ మేష్టార ఎత్తు? రా వెళ్ళిపోదాం—నే నీ విషయంలో చస్తే ఇంకొక్క అడుగు ముందుకు వెయ్యదలచుకో లేదు, ఏమయినా సరే.

నళిని: మేష్టారూ, ఏమంటారు? వెళ్ళిపోమా?

పాపా: ఆ—వద్దు వద్దు—ఇదిగో నళినీ, సుశీ, ఆగండి. సుశీ, నేను నీ విషయంలో—ఇంత జరిగింది కనుక—అనవసరంగా తొందరపడి వ్యవహరించడం లేదనే అనుకుంటున్నాను—క్షమించు—నీవంటి దానికి నే నే విధంగా నైనా యోగ్యుణ్ణని నీకు తోచినట్లయితే—ఇంకేమనను?—సుశీ, నన్ను కరుణించవూ?

నళిని: ఏమే సుశీ, రాయిలా మాట్లాడవు? పాపం మేష్టారు ఇంతగా ప్రాధేయపడుతూన్నప్పుడు—ఆ మనసు ధైర్యం చెప్పవేమే?

సుశీ: నేను ముందుగా నే చెప్పాను కాదుటే నీతోటి? మేష్టారికి చెప్పేసెయ్.

నళిని: ఏం మేష్టారూ, తెలిసిందా? మా సుశీ మిమ్మల్ని వరించింది.

పాపా: ఆ ఆ—నిజంగా నే సుశీ నన్ను వరించిందా? నళినీ ఈ జరిగిందంతా నాటకం కాదు కదా? అంతా నిజమేనా? సుశీ, సుశీ!

నళిని: మేష్టారికి అన్నీ సందేహాలే! సుశీ ఈ పూలమాల తీసుకో—ఊ ఇల్లా కూర్చోండి మేష్టారూ—సుశీ నీ మాటగా మెళ్ళో దండ వేస్తేనే గాని ఈయన గారి అనుమానాలు తీరవు ఇప్పుడు.

పాపా: ఆహాహా, నేను ధన్యుణ్ణి—ప్రణయ వరంలో నిజంగానే సుశీ నన్ను వరించింది!

నళిని: మొత్తానికి సాధించారు మేష్టారు! ఈ మాత్రం దానికి—ఇంత నాటకం జరగడానికి కారణం మీరే. ఫస్ట్ ఇయర్ లో మొట్టమొదటి రోజున క్లాసులో చూసినప్పుడే మీరు మీ ప్రాణాలు సుశీ చేతుల్లో పెట్టేశారు. ఎవరికి తెలియని రహస్యం ఇది? ఎప్పుడో జరిగిపోవలసిన దానికి ఇంత రాద్ధాంతం చేశారు. పైగా నాచేత ఎన్ని అబద్ధా లాడించారో లెక్ఖ లేదు. ఆ సుబ్బన్న గాడు పాపం అన్నీ నమ్మేశాడు. ఆ పాపమంతా మేష్టారిదే.

పాపా: తప్పు ఒప్పుకుంటున్నాను—ఇప్పుడు ఎన్ని పాపాలేనా సంతోషంగా భరించగలను నేను. నిజంగా గృహస్థ జీవితంలో ఉండే ఆనందాన్ని నాకు చవిచూపించినవాడు సుబ్బన్నే—ప్రొద్దున్నే వాడు నాకు చేసిన హితబోధ బాగా పని చేసింది. వాడు రాగానే అమ్మగారి విషయంలో నావల్ల జరిగిన పొరపాటుకు గాను క్షమార్పణ వేడుకుంటాను.

సుశీ: మంచి పని లెండి. చెయ్యవలసినంతా చేసేశారు—ఇంక ఇప్పుడు క్షమార్పణ వేడుకుంటారా? ఆ సంగతి తరవాత చూద్దాం గాని—ముందు త్వరగా స్నానానికి లేవండి. కాలేజికి టైమ్ అయిపోతోంది మీకు.

పాపా: నీకు మాత్రం కాలేజీ లేదూ?

నళిని: మేష్టారి కెంత చెప్పినా ఇంతే! సుశీ కాలేజీకి వచ్చి ఇంకా మీ శిష్యరికం చేస్తుందనేనా మీ ఆశ?

సుశీ: ఇంకా నా కెక్కడి కాలేజీ? ఈ ఇల్లు సరిదిద్దుకు నేప్పటికి అవుతుంది నా పని! అందుకోనూ, మీ మేష్టారి సంగతి నీకు తెలియని దేముంది? ఈయన ఒక పెద్ద ప్రాక్టికల్ టెస్టు నాకు! ఈ టెస్టు ముందు ఏ కాలేజీ ఎడ్యుకేషనూ పనికిరాదు.

పాపా: ఆ, ఆ—నీవంటి తెలివైన పిల్ల! ఐ మీన్—సుశీ, కాలేజీ మానేసినట్లేనా?

నళిని: నట్లే ఏమిటి? డెఫినిట్ గా. ★


**బహుమతి రు. 500**

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులను చూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసన గల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా పెంచును. ఇదిగాక మెదడుకు చలువ నిచ్చును "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు "జ్ఞాపకశక్తి"ని, కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0, 3 సీసాలు రు 12/- పూర్తిగా నెరసివుంటే ఒక సీసా రు 7/-లు 3 సీసాలు రు 18/-లు ఇది పనిచేయదని నిరూపించిన రు 500/-

BIHAR LABORATORIES.
(51) P.O., Rajdhanwar (H. Bagh).